

అవివేకులు

చౌళూరు సత్యనారాయణరావు

ఒక గ్రామములో ఒక వర్తకుడు గలడు అతని పేరు సుబ్బిశెట్టి అతని యింటిముందర ఒక బావి గలదు ఆ వీధిలో నుండేవాళ్లందరు సుబ్బిశెట్టి బావికివచ్చి నీళ్లు తీసుకుపోతూ వుంటారు కొద్ది రోజుల తర్వాత సుబ్బిశెట్టి ప్రక్క యింటి తంబుశెట్టితో ఏదో విషయంలో కొట్లాడాడు ఆ ద్వేషంతో అతన్ని తన బావివద్దకు నీళ్ళకు రానీయక అడ్డగిస్తూ ఉండేవాడు. ఇప్పుడు తంబుశెట్టికి చాలకష్టము వచ్చింది మరోవీధికి వెళ్లి అక్కడ నుంచి నీళ్లు తెచ్చుకొనుచుండేవాడు ఈలాగ కొన్నిరోజులు గడచింది కడపటికి అతనికి విసుగెత్తి, సుబ్బిశెట్టికి 1000 రు ఇచ్చి బావిని కొన్నాడు తంబుశెట్టి బావిని కొన్న మరుక్షణమునుంచి, సుబ్బిశెట్టిని బావివద్దకు రానీయక సతాయించడం మొదలుపెట్టాడు సుబ్బిశెట్టికి ఏమిచేయుటకు తోచలేదు. ఒక వకీలుదగ్గరకు పోయి తన కష్టాలన్నీ చెప్పుకొన్నాడు 'నరే అతనిపై దావా వేసుకో' అని చెప్పిపంపాడు. మరునటిరోజు కోర్టులో వకీలు - "సుబ్బిశెట్టి బావిని మాత్రమే అమ్మాడు కానీళ్లను అమ్మలేదు గనుక నీళ్ళు తీసికొని పోవడానికి సుబ్బిశెట్టికి పూర్తి అధికారముంది-'అని వాదించాడు. మునసబుగూడ సుబ్బిశెట్టికి అనుకూలంగా తీర్పు చెప్పాడు మరుదినమునుండి తంబుశెట్టిని బావివద్దకు రానీయకుండా మరలా అడ్డగిస్తూ వచ్చాడు సుబ్బిశెట్టి తంబుశెట్టి వకీలు దగ్గరకు పోయి- 'నేను బావినికొన్నాను కావున నేను బావికి స్వంతదారుడను నేను నీళ్ళుతీసికొని పోవడానికి హక్కు వుంది కాని అతనికి హక్కు ఎక్కడవస్తుందయ్యా?' వకీలు - "నీళ్ళు అతనివి కావు అతనికి నీళ్ళు తీసుకుపోవడానికి హక్కు వుంది కాని అతనికి నీళ్ళు